క్లుప్తంగా

సీఎంకు శుభాకాంక్షలు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్: నూతన సంవత్సరం సందర్భంగా షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ నేత తాండ్ర కాశీనాథ్‌రెడ్డి ఉన్నారు.

ఇత్తడి ద్వారం బహూకరణ



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

షాద్‌నగర్: జానంపేట వేంకటేశ్వరస్వామి దేవాలయానికి ఓ భక్తుడు సోమవారం ఇత్తడితో తయారు చేయించిన ఉత్తర ద్వారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, వ్యాపారవేత్త బాల్‌రాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఆదర్శకాలనీలో గుండ్ల నర్సింహ్మ ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నేత గోద మాధవులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో శ్రీధర్‌గౌడ్, చెన్నయ్య, రాములు యాదవ్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గెలుపొందిన విద్యార్థులు

కేశంపేట: జార్ఖండ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి 32వ సబ్ జూనియర్ త్రోబాల్ టోర్నమెంట్‌లో మండలంలోని కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కాంస్య పతకం సాధించారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అఖిల, వైష్ణవి పోటీల్లో పాల్గొని గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ తెలిపారు. కాంస్య పతకం సాధించడంపై విద్యార్థులతో పాటు పీఈటీ శిరీషలను మండల విద్యాధికారి మనోహర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీనివాససాగర్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ యాదయ్య అభినందించారు.

ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి అలానే వదిలేస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లను తవ్వాలంటే ముందుగా మున్సిపాలిటీ నుంచి అనుమతి పొందడంతో పాటు, ఇంజనీరింగ్ వి భాగం అధికారులు ఇచ్చిన అంచనా ప్రకారం ముందుగానే డబ్బులను డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధనలు ఏవీ పాటించకుండా పైప్‌లైన్లు, డ్రైనేజీ లైన్‌లను కలపడం కోసం ఎక్కడపడితే అక్కడ తవ్వి అలానే వదిలేస్తున్నారు. దీంతో అక్కడ గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా రోడ్లు తవ్వుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



మొయినాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయంలో కిక్కిరిసిన భక్తులు



మొయినాబాద్: స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భక్తులు

కొత్త ఆశలతో..

కొత్త సంవత్సరం.. కోటి ఆశలతో భక్తులంతా దేవాలయాల బాట పట్టారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఆలయాలకు భక్తుల భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్త జనసంద్రాన్ని తలపించాయి. సోమవారం తెల్లవారు జామున 4గంటల నుంచే భక్తులు క్యూ కట్టారు. సాయంత్రం 5 గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయాల నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. - సాక్షి, నెట్‌వర్క్



మొయినాబాద్: భక్తులకు హారతి ఇస్తున్న అర్చకుడు



మొయినాబాద్‌రూరల్: ఆలయం ఎదుట బారులుతీరిన భక్తులు



చేవెళ్లలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో...



చేవెళ్ల: స్వామివారి దర్శనానికి క్యూ



కేశంపేట: వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు



చేవెళ్ల: వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న సర్పంచ్

ఇంటింటికి రాములోరి అక్షింతలు



షాబాద్: అక్షింతలకు పూజలు చేయిస్తున్న సర్పంచ్ పెంటయ్య, రమేష్ పంతులు

షాబాద్: ఇంటింటికీ రాములోరి అక్షింతలు పంపిణీ చేస్తామని తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ సమ్మి పెంటయ్య, పూజరి రమేష్ పంతులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాళ్లపల్లిలో హనుమాన్ దేవాలయంలో శ్రీరాముడి అక్షింతల శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ఇంటింటికీ అక్షింతల పంపణీ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 1 నుంచి 15వ తేదీ వరకు గడపగడపకూ అయోధ్య పూజిత అక్షింతల వితరణ ఉంటుందన్నారు.

దేశానికే ఆదర్శం అయోధ్య ఆలయం

మొయినాబాద్‌రూరల్: అయోధ్య రామజన్మభూమి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల అంజిరెడ్డి, అయోధ్య రామజన్మభూమి సంరక్షక సభ్యులు రవీందర్‌చారి పేర్కొన్నారు. మండలంలోని అమ్డాపూర్ గ్రామంలో అయోధ్య రామజన్మ భూమి అక్షింతలను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. అయోధ్య రామజన్మ



మొయినాబాద్‌రూరల్: అక్షింతలను రవీందర్ చారి కుటుంబసభ్యులకు అందజేస్తున్న నేతలు

భూమిని సందర్శించి వద్ద రవీందర్ కుటుంబ సభ్యులకు రామజన్మభూమి అక్షింతలను, రసీదును అందజేశారు. జై రామజన్మభూమి, జై అయోధ్య అంటూ నాయకులు, యువకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో నోముల అంజిరెడ్డితో పాటు ప్రభాకర్‌రెడ్డి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాంగ్రెస్ నాయకులు భీంభరత్, సురేందర్‌రెడ్డి

షాబాద్: అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాడు బ్రిటీష్ కబంధహస్తాల నుంచి భారతజాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి, నాయకులు పామెన నర్సింహులు, అశ్వక్‌అలీ, శ్రీను, చెన్నయ్య, నర్సింహులు, తదితరులున్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించండి

షాబాద్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చందిప్ప జంగయ్య



విలేకరులతో మాట్లాడుతున్న జంగయ్య, ప్రభాకర్‌రెడ్డి తదితరులు

షాబాద్: గ్రామ పంచాయతీ పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చందిప్ప జంగయ్య పేర్కొన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్ఎం మినీ స్టేడియంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలకు సంవత్సరం రోజుల నుంచి నిధులు రాక అభివృద్ధిలో వెనుకపడి పోయామన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచుల పదవీ కాలం పూర్తియిన తర్వాత స్పెషల్ ఆఫీసర్లను నియమించకుండా పూర్తి బాధ్యతలు సర్పంచ్‌లకే ఇవ్వాలని కోరారు. నిధుల విడుదల జాప్యంతో సర్పంచ్‌లు అటు ప్రజలకు సమాధానం చెప్పలేక ఇటు పనులు పూర్తి చేయలేక సతమతమవుతున్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణకు నిధులు లేక , చిన్న పంచాయతీల సర్పంచ్‌లు ట్రాక్టర్ కిస్తీ చెల్లించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు చెత్త తరలింపు, అవెన్యూ ప్లాంటేషన్‌కు నీటి సరఫరా, ఇతరత్రా పనులకు ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్‌కు సైతం డబ్బులు లేవన్నారు. తాగునీటి పైపులైన్ల లీకేజీలు, వీధి లైట్ల కొనుగోలు, మోటార్ల మరమ్మతులను సైతం సర్పంచ్‌లే సొంతంగా చేయిస్తుండగా, ప్రతి నెలా సిబ్బంది వేతనాల కోసం నానా తంటాలు పడుతున్నామని వాపోయారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, కుమ్మరి దర్శన్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, నాయకులు రవీందర్, పాండు, రాజేందర్‌రెడ్డి, సత్యం, ప్రభాకర్ జీన్నారు.

క్రీడలతో ఆరోగ్యం



క్రికెట్‌పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ లింగం

షాబాద్: క్రీడలు దేహధారుఠ్యానికి ఎంతో దోహదపడుతాయని దామర్లపల్లి గ్రామ సర్పంచ్ బోకుల లింగం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దామర్లపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ. 20వేలు ద్వితీయ బహుమతి రూ.10వేలు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమి గెలుపునకు నాంది కావాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా ఆటలు ఆడాలని తెలిపారు. క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి క్రీడాపోటీలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు బండ కుమార్, కర్రి రమేష్, కమ్మరి మాధవచారీ, బోకుల మహేందర్, తదితరులున్నారు.

పొగమంచు కప్పేసిన వేళ



చలి తీవ్రతకు పొగమంచు తోడవ్వడంతో రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో సోమవారం తెల్లవారుజాము నుంచి మంచు దుప్పటిలా పరుచుకుంది. ఉదయం 8 గంటల వరకు మంచు కమ్మేసింది. కందుకూరు సమీపంలో శ్రీశైలం రహదారిపై లైట్ల వెలుగులో వాహనాలు ఇలా నిదానంగా వెళుతున్నాయి. బయటికి పనులపై వెళ్లే వారు అవస్థలు పడ్డారు. - కందుకూరు

అంబేడ్కర్ కలల సమాజాన్ని నిర్మించుకుందాం

సర్పంచ్ బండారి శైలజ

చేవెళ్ల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఆదివారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సౌజన్యంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో 'సంఘం శరణం గచ్ఛామి' అనే అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలపై చూపుతున్న వివక్షను రూపుమాపాలనే ఉద్దేశంతో అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి మనకు అందజేశారన్నారు. ఆయన జీవిత ఆశయాలు, లక్ష్యాలను నేటి తరానికి తెలియజేయడం కోసం నాటకం ప్రదర్శించటం చాలా సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే అంబేడ్కర్ ఆశయాలు నెరవేర్చినట్లు అవుతుందన్నారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై నిర్వహించిన సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సామిల్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, సీఐటీయూ డివిజన్ ఇన్‌చార్జి దేవేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, సోషల్‌వెల్ఫేర్ అధికారులు మాధవి, సురేశ్, జయప్రద, పాండు, ఉపాధ్యాయుడు సుధాకర్, నాయకులు యాదయ్య, విజయ్, సత్యనారాయణ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



నాటక ప్రదర్శన ప్రారంభించి మాట్లాడుతున్న శైలజ, తదితరులు

ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

మండల అధ్యక్షుడు లింగం

షాబాద్: ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో ఎదగాలని షాబాద్ మండల అధ్యక్షుడు ఎస్. లింగం ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్ ఆవరణలో ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అందరికీ నూతన సంవత్సరాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లంతా ఏకతాటిపైకి వచ్చి అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ -ఏ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాసయ్య, జంగయ్య, వెంకటయ్య, జనార్థన్, కావలి చంద్రశేఖర్, బాల్‌రాజ్, వెంకటయ్య, నర్సింహులు, గౌరీశ్వర్ తదితరులున్నారు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



మొయినాబాద్‌రూరల్ : ముగ్గులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



మొయినాబాద్‌రూరల్: చలిమంటలతో స్వాగతం పలికిన మహిళలు



గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సతీష్‌రెడ్డి దంపతులు



నాగర్‌గూడలో ఇంటి ఎదుట ముగ్గులు వేస్తున్న మహిళలు

నూతన 'సందడి'

కొత్త ఏడాదికి యువత ఘన స్వాగతం పలికింది. 2023 ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి కేరింతలతో వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాది 2024కి స్వాగతం పలికారు. టపాసులు పేల్చుతూ, కేక్‌కట్ చేసి ఒకరి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి సందడి చేశారు. సోమవారం కొత్త ఏడాది తొలిరోజు ప్రజాప్రతినిధులను కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



జిల్లేడ్ చౌదరిగూడ మండలం రావిర్యాలలో కేక్ కట్‌చేస్తున్న చిన్నారులు